www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024
5
వైఎస్ఆర్

రిమ్స్ వైద్యులకు సూచనలు, సలహాలిస్తున్న జడ్జి

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి - కడప

విద్య చాలా విలువైందని క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. పిల్లల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం, హాస్టల్‌లను జడ్జి సందర్శించారు. పిల్లలు ఏయే తరగతులను అభ్యసిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, వంటశాలలను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలపై ఆరా తీశారు. పిల్లల విద్యా, ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం హాస్టల్‌ను విజిట్ చేసి వారికి అందుకున్న భోజనం సదుపాయాలను పరిశీలించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహం, సూపరింటెండెంట్ వీరయ్య, డిస్ట్రిక్ ప్రొబిషన్ ఆఫీసర్ చెన్నారెడ్డి, వైద్యాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ముఖ్యం

సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ గురువారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, రిమ్స్‌ను సందర్శించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఇన్చార్జి మెడికల్ సూపర్నెంట్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి : హెచ్ఎం

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ కార్పొరేషన్ గాంధీనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పకుమారి పిలుపునిచ్చారు. గురువారం ఫ్లోర్ బాల్ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు గత నెలలో నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని పేర్కొన్నారు. వీరు జాతీయస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో జంగల్ కట్ చెన్నైలో నిర్వహించే ఫ్లోర్ బాల్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు స్కూల్ విద్యార్థులు వెళ్లడం ఆనందంగా ఉందని తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారాలు లోకేశ్వర్, అస్మతుల్లా, మణిదీప్, బన్నీని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పిఇటి రమేష్ , ఎం.ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షోభంలోనూ సంక్షేమం : టిడిపి

ప్రజాశక్తి-కలసపాడు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం ఏర్పడిన ప్రతి కూల పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని టిడిపి మండల నాయకులు పామూరు బాలిరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజుపాలెం పంచాయతీలో కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. వందరోజుల పాలనలో ప్రజలకు చేసిన మంచి పనులను వివరించారు. బద్వేల్ నియోజకవర్గంలో బిజివేముల వీరారెడ్డి అంటే ఒక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఆయన హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు బద్వేల్ టిడిపి ఇన్‌ఛార్జి రితీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, శివరాంరెడ్డి, నారాయణరెడ్డి, చిన్న పుల్లారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు దసరా సెలవులు ప్రకటించాలి

ప్రజాశక్తి - కడప : యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు దసరా సెలవులు ప్రకటించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జిసిటిఎ), ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం (జిసిజిటిఎ) సంయుక్త కార్యాచరణ కమిటీ (జెసిఎ) ఆధ్వర్యంలో యోగి వేమన యూనివర్సిటీ కులసచివులు ఆచార్య రఘునాథరెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జెఎసి నేతలు డాక్టర్ నీలయ్య, డాక్టర్ నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రకటించిన విధంగా డిగ్రీ కళాశాలలకు కూడా అక్టోబర్ 4 నుంచి 11 వరకు దసరా సెలవులు ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో జిసిటిఎ అధ్యక్షులు డాక్టర్ శశికాంత్ రెడ్డి, జిసిజిటిఎ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి- గోపవరం : బద్వేలు - కాలవపల్లె గానుగపెంట వెళ్లే రోడ్డు వర్షం కారణంగా దారుణంగా తయారైంది. కంప చెట్లు రోడ్డు ఆక్రమించడంతో రాకపోకలకు చాలా అంతరాయం ఏర్పడింది. ఆ చుట్టు గ్రామాల ప్రజలు సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి జెసిబి సహాయంతో రాకపోకలు పునరుద్ధరించారు. రోడ్డుకి ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించారు.

చదరంగంలో మెరిసిన కెపిఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మండల స్థాయి పోటీలలో కెపిఎస్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి, అగ్రస్థానాలను సాధించి తదుపరి స్థాయికి చేరుకున్నారు. చదరంగం అండర్ -4 విభాగంలో విద్యార్థులు కమల్ నయన్, తన్మయి కాంత్. అండర్-17లో సేతు ఆశ్రిత్ రెడ్డి, అషితా రెడ్డి అద్భుతంగా రాణించారు. వ్యూహాత్మక ప్రతిభను ప్రదర్శించి ప్రత్యర్థులను అధిగమించారు. ఎంపికైన విద్యార్థులు, నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఖో-ఖో అండర్-14లో జస్వంత్ రెడ్డి, అఖిలేష్ రెడ్డి, యోక్షిత రెడ్డి, లిషిత. అండర్-17 ద్రుపద్ రెడ్డి, నవనీత్ రెడ్డి, సమీర రెండింటిలోనూ ఆధిపత్యం వహించారు. విశేషమైన వేగం, చురుకుదనం జట్టుకృషిని ప్రదర్శించారు. వారి ఆకట్టుకునే ప్రదర్శన నియోజకవర్గ స్థాయి పోటీలో స్థానం సంపాదించింది. బ్యాడ్మింటన్ అండర్-14 విభాగంలో విద్యార్థిని హృతిక విజేతగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీకి ఎంపికైంది. ఈ సందర్భంగా కడప పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విజయాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. 'క్రీడల పట్ల వారికి ఉన్న అంకితభావం, అభిరుచి నిస్సందేహంగా వారిని మరింత ఎత్తుకు నడిపిస్తుందని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందిస్తూ రాబోయే పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపల్ విజేతలు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్

కలెక్టరేట్ సిబ్బందితో కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప

పరిసరాలను శుభ్రంగా ఉంచడంతోపాటు పచ్చదనంతో నింపాలని, కార్యాలయాలను సొంత నివాసాల్లా అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవలన్న కలెక్టర్ శివశంకర్ లోతేటి మాటలను తూచా తప్పక పాటిస్తూ కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులు వారివారి బ్లాకుల వద్ద 'స్వచ్ఛతాహి సేవా' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని పరిసరాలన్నింటిని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పార, పలుగు పట్టి పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఈ 'స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు సంస్థాగత రంగాలకు చెందిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను శుభ్రపరచుకుంటున్నారని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్ఫూర్తితో మన జిల్లాను కూడా స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. అందులో భాగంగానే కలెక్టరేట్ ప్రాంగణాన్ని అధికారులు, సిబ్బందితో శుభ్రంగా మార్చారన్నారు. ఇదే స్ఫూర్తితో నగర ప్రజలు స్వచ్ఛందంగా ఎవరి పరిసరాలు వారు శుభ్ర పరుచుకుంటే నగరంతో పాటు పట్టణాలు, పల్లెలు ఆరో గ్యకరంగా, ఆహ్లాద కరంగా, స్వచ్ఛంగా మారుతాయన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిపిఒ ప్రభాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఎఒ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఐఅండ్‌పీఆర్ ఎడి పి.వేణుగోపాల్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో పరిసరాల శుభ్రత

కడప అర్బన్ : నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశాల మేరకు, నగరపాలక సంస్థలోని అధికారులు, ఉద్యోగులు 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా గురువారం వారి సెక్షన్ పరిసరాలను శుభ్రపరచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సెక్షన్‌లో ఉన్న వారు, వారి కార్యాలయ పరిసరాలను శుభ్రపరచాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మన నగరం పరిశుభ్రంగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత మన ఆరోగ్యానికి, మన సమాజ అభివృద్ధికి కీలకమైందని చెప్పారు. ప్రతి ఒక్కరూ శ్రమించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని కోరారు. మన కృషి మన కడపను ఒక శుభ్రమైన, హరిత నగరంగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, రెవెన్యూ, ఎస్టాబ్లిష్మెంట్, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, నగరపాలక సిబ్బంది అందరూ తమ తమ సీట్లు, పరిసరాలను శుభ్రపరచి, వ్యర్థాలను తీసివేయడంలో చురుకుగా పాల్గొన్నారు.

సిద్ధవటం: మన పనిచేసే ప్రాంతాలైన ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకుందామని తహశీల్దార్ మురాషావలి పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ పరిసరాలను స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుభ్రపరిచారు. కార్యాలయ ప్రాంగణంలోని ప్లాస్టిక్ చెత్తను, పిచ్చిమొక్కలు, ముళ్ల పొందలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని, అప్పుడే వ్యాధులు మనదరికి చేరవని పేర్కొన్నారు. అలాగే మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధవిలత, విఆర్ఒలు, ఇసిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో గదులు శుభ్రం చేసుకుంటున్న సిబ్బంది

స్టాక్ పాయింట్‌ను నీటితో నింపాలి

ఎమ్మెల్యేకు ఏపి రైతు సంఘం వినతి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

గుర్రం గుంపు స్టాక్ పాయింట్‌ను నీటితో నింపాలని ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కొలుములపల్లె పంచాయతీ గ్రామసభలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ గాలేరు-నగరి ప్రాజెక్టు నిధులు కేటాయించి పూర్తి చేసి మండలంలోని గుర్రం గుంపు ప్రాజెక్టును నీటితో నింపాలని కోరారు. ప్రాజెక్టును నీటితో నింపితే తద్వారా భూగర్భజలాలు పెరిగి రైతులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పైగా మండలంలో అన్ని చెరువులకు నీటితో నింపచ్చని తెలిపారు. బుగ్గ వంక డ్యాం ప్రాజెక్టుకు ఉన్న కాలువలకు లైనింగ్ సరిగా లేకపోవడంతో డ్యామ్ నిండినప్పుడు పంట పొలాల మీదికి నీళ్లు వస్తున్నాయని, పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల ముందు అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేల హామీని అమలు చేయాలని ఆయన కోరారు. గత సంవత్సరం 2023 పెండింగ్‌లో ఉన్న ఖరీఫ్ రబీ పంటల బీమా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న గాలేరు - నగరి ప్రాజెక్టును నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని, తన చిరకాల కోరికను నెరవేరుస్తానని, పంటల బీమా ఇన్సూరెన్స్, రైతుల పెట్టుబడి సాయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెబుతుందని చెప్పారు. వినతిపత్రం ఇచ్చినవారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, చింతకొమ్మదిన్న మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, చిన్న సిద్దయ్య, నాయకులు రమణ సిద్దయ్యతో రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మార్కులు ప్రామాణికం కాదు : విసి

ప్రజాశక్తి -కడప అర్బన్ : ఉన్నత విద్యలో మార్కులు ప్రామాణికం కాదని నైపుణ్యత ముఖ్యమని, జాతీయ విద్యా విధానం ద్వారా ప్రయోగాత్మక విద్యా బోధన అమల్లోకి రానుందని, నాలుగేళ్ల హానర్స్ కోర్స్ సత్ఫలితాలను ఇస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణా రెడ్డి వెల్లడించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్నమాచార్య సెనేట్ హాల్ లో 'ఉన్నత విద్య ప్రయోజనాలు, వ్యూహాలు సవాళ్లు, నైపుణ్యం-ఆధారిత పాఠ్యాంశాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను రిజిస్ట్రార్ ఆచార్య రఘునాథ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ పరిశ్రమల సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచే దిశగా విద్యాలయాలు ప్రయత్నాలు ప్రారంభించాయని, నాలుగేళ్ల హానర్స్ కోర్స్ సత్ఫలితాలను ఇస్తుందన్నారు. వైవీయూ నైపుణ్యత గల విద్యార్థులను తయారు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ మన దేశం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిష్కృతం అయినా నైపుణ్యత లేని యువత వల్ల దేశ ఆర్థిక అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 47 శాతం మంది విద్యార్థులు మాత్రం సరైన నైపుణ్యతను కలిగి ఉన్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఇపి-2020 విద్యారంగంలో ఒక మైలురాయి అన్నారు. ఈ విధానం ఎన్నో విప్ల వాత్మకమార్పులను తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్య వక్త తిరుపతి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఆచార్యులు టి. సునీల్ కుమార్ మాట్లాడుతూ నైపుణ్య ఆధారిత విద్యా విధానం అమలు కావాలన్నారు. తరగతి గదిలో థియరీతో పాటుగా ప్రాక్టికల్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నేర్చుకునే విధానంలో ఆరు దశల గురించి విశ్లేషించారు. వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) ఆచార్యులు ఎస్.ఎం. ఫారూక్ 'ఉన్నత విద్యలో కృతి మేధ పాత్ర' గురించి వివరించారు. కన్వీనర్లు సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. లలిత బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సరిత, అప్లయిడ్ మ్యాథమెటిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.ఎస్. ఎస్. సునీత వర్క్ షాప్‌ను సమన్వయం చేశారు. రిమ్స్ వైద్యురాలు డాక్టర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ నైపుణ్యాల లేమి నుంచి బయటపడడానికి మార్గాలను సూచించారు. కార్యక్రమంలో ఉప ప్రధాన ఆచార్యులు పి.పద్మ, డీన్‌లు ఆచార్య ఎ.జి.దాము, డాక్టర్ కాత్యాయని, విద్యార్థులు హాజరయ్యారు.

4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి -కడప అర్బన్ : ప్రొద్దుటూరులో ఈనెల 29న నిర్వహించే రాయలసీమ విద్యావంతుల వేదిక 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాయలసీమ విద్యావంతుల వేదిక, రాయలసీమ విద్యార్థి సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు. గురువారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ వద్ద మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ సభ్యులు చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, పుత్తా శివారెడ్డి మాట్లాడుతూ 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి ప్రధానంగా రాయలసీమ ప్రతినిధులే ముఖ్యమంత్రులయ్యారు, ఏ ప్రాంతం వ్యక్తి ముఖ్యమంత్రి అయినా రాష్ట్ర ప్రజలందరినీ సమానంగా పాలించాలని పేర్కొన్నారు. 4వ మహాసభలకు ప్రజలంతా చేరుకుని ఉద్యమ కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్ మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాల్లో టిడిపి, వైసిపి వంతులవారీగా అధికారంలోకి వచ్చాయని తెలిపారు. సీమ గురించి ఎన్నికల ప్రకటనలు తప్ప నికరంగా చేసిందేమి లేదన్నారు.

పోలీస్ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - కడప అర్బన్ : మహిళా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలలోని మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణమండపంలో 3 రోజులుగా విజయవాడ మణిపాల్ హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన రొమ్ము, గర్భాశయ కేన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షల ముగింపు కార్యక్రమానికి ఎస్పి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విధుల్లో నిమగ్నమై సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోలేని సిబ్బంది మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గత నెలలో పోలీస్ సిబ్బందికి జిల్లా కేంద్రంలోని పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేశామని, మున్ముందు మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. క్యాంప్ ఏర్పాటుకు సహకరించిన మణిపాల్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్‌కు, రేడియేషనల్ ఆంకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్. శ్రీదివ్య, రామ్ చక్రవర్తి, సిబ్బందికి, విజయవంతమయ్యేలా చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఎఆర్ అదనపు ఎస్పి ఎస్.ఎస్.వి కృష్ణారావును, అదనపు ఎస్పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబుని, పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ మేరీ సుజాత, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మహిళా ఎస్ఐలు పావని, నస్రీన్, మహిళా కానిస్టేబుళ్ల లక్ష్మీదేవి, మాధవీలత, కృష్ణవేణిని అభినందించారు. క్యాంప్ నిర్వహణకు సహకరించిన మణిపాల్ ఆస్పత్రి సిబ్బందికి ఎస్పి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్పి (ఏ.ఆర్) ఎస్.ఎస్.వి కృష్ణారావు, పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మేరీ సుజాత, ఎఆర్ డిఎస్పి మురళీధర్, ఆర్ఐలు ఆనంద్, టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, ఆర్ఎస్ ఐలు, మహిళా పోలీసు సిబ్బంది, హోమ్‌గార్డులు, డిపిఒ సిబ్బంది, వారి కుటుంబాలకు చెందిన మహిళలు ఉన్నారు.

బాలగొండ గంగాధర్‌కు పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరానికి చెందిన చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్‌కు 2024 సంవత్సరానికిగాను రాష్ట్ర పర్యాటకశాఖ ఎక్సలెన్స్ అవార్డును ప్రకటించింది. పర్యాటకంపై రాష్ట్ర స్థాయిలో ప్రస్తుత స్థితిగతులు, ఆర్థిక, సామాజిక ప్రభావం తదితర అంశాలపై ఆయన జాతీయ స్థాయిలో ప్రచురించిన పత్రాలు, పుస్తకాలకు ఈ బహుమతి లభించింది. గంగాధర్ సుబ్బిరెడ్డి డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేశారు. అనంతరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కూడా సేవలు అందించారు. దాదాపు ఐదేళ్లపాటు ప్రత్యేక అనుమతులతో కళాశాలలో విద్యార్థులతో పర్యాటక విభాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నగరంలో పలు పర్యాటక, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన స్ఫూర్తితో దాదాపు వంద మందికి పైగా యువతులు పర్యాటకరంగంపై నైపుణ్యం సాధించారు. గంగాధర్ ప్రస్తుతం వేంపల్లె డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నారు.

నేడు 'ఏచూరి' సంస్మరణ సభ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మార్క్సిస్టు మేధావి, సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి సంస్మరణ సభ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సీతారాం ఏచూరి జిల్లా ప్రజానీకానికి అందించిన సేవలను స్మరించుకునే ప్రయత్నం చేస్తోంది. సంస్మరణ సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సంస్మరణ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. ఆయనతో పాటు కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, మాజీ ఎంపీలు సాయిప్రతాప్, తులసిరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, మాజీ మంత్రి అహ్మదుల్లా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త కందుల రాజమోహన్‌రెడ్డి, టిడిపి, వైసిపి, కాంగ్రెస్, జనసేన జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎన్.డి.విజయజ్యోతి, ఎస్.శ్రీనివాసులు హాజరుకానున్నారు. వారితో పాటు జిల్లాలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయ శక్తులు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు హాజరు కానున్నారు. పార్టీలకు అతీతంగా సంస్మరణ సభకు ప్రజలు, నాయకులు తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర కార్యదర్శి రామ్మోహన్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏచూరికి జిల్లా ఉద్యమాలతో కలిగిన అనుబంధాన్ని నెమరువేసుకుని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రకటించనున్నారు.

నేడు గండికోటలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

ప్రజాశక్తి - కడప

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఈ నెల 27న మధ్యాహ్నం 3 గంటలకు గండికోటలో ఘనంగా నిర్వహించనున్నామని కలెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహి ంచే ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా గండికోటలో ఈక్వెస్ట్ ట్రైన్ ఫెసిలిటీ, చిల్డ్రన్స్ పార్క్, ఎటిఎం పార్కింగ్ ఏరియా, ఎంట్రెన్స్ గేట్ తదితర వాటిని ముఖ్య అతిథులు ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 5.30 గంట లకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గండికోట లోగో, పాంప్లెట్‌ను లాంచ్ చేస్తామని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారని తెలిపారు.

ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు..

కడప అర్బన్ : ప్రపంచ పర్యాటక దినోత్సవం, గండి కోట ఉత్సవాలు పురస్కరించుకుని ఈ నెల 27 ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు నడుపుతుందని పర్సనల్ ఆఫీసర్ ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కడప నుంచి ఉదయం 9.00 గంటలకు, మధ్యాహ్నం 12.00 గంటలకు స్పెషల్ సర్వీస్‌లు గండి కోటకు నడుపుతామని పేర్కొన్నారు. తిరుగు ప్రయాణం రాత్రి 7.30 ఉంటుందని తెలిపారు. జమ్మలమడుగు - గండికోట మధ్య ఉదయం 8.00 గంటల నుంచి సాయత్రం 5.00 గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు నడుపుతామని పేర్కొన్నారు.

దసరాకు 230 ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి - కడప అర్బన్

దసరా పండుగ సెలవుల రద్దీని పురస్కరించుకుని ఎపిఎస్‌ఆర్‌టి కడప జిల్లా నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఛార్జీలతోనే బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 8 నుంచి మొదలుకొని ఆరు డిపోల నుంచి ప్రత్యేక బస్సు నడుపుతామని తెలిపారు. వీటికి అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. హైదరాబాదు 90, బెంగళూరు 70, విజయవాడ 30, చెన్నై 50, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురానికి 30, మొత్తం 230 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్టోబర్ 7, 8 తేదీలలో తిరుపతికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన దూర ప్రాంత ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్‌టిసి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అక్టోబర్ 16న అరుణాచలం పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని 6 డిపోల నుంచి ప్రత్యేక బస్సులు భక్తుల కోసం నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

సుదర్శన్‌ను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

ఇంటిపై దాడి హేయం : వైసిపి

ప్రజాశక్తి - కడప

వైఎస్‌ఆర్‌టియుసి నాయకుడు సుదర్శన్ ఇంటిపై జనసేన కార్యకర్తలు దాడి చేయడం హేయనీమని డిప్యూటీ మాజీ సిఎం అంజాద్‌బాషా, మేయర్ కె.సురేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం వారు సుదర్శన్‌రాయల్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కడప నగరంలోని దేవుని కడపలో నివాసం ఉంటున్న సుదర్శన్ ఇంటిపై జనసేన కార్యకర్తలు బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సుదర్శన్‌కు పూర్తిగా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులిసునీల్ కుమార్, కార్పొరేటర్ పాకా సురేష్, నాయకులు దాసరి శివ, రమేష్ రెడ్డి , మునిశేఖర్ రెడ్డి, రామకృష్ణ, శివ,ఉదయ్ పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని అంగడి వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దస్తగిరమ్మ పదవ తరగతిలో పాఠశాల మొదటి స్థానంలో నిలవడంతో ఆ పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు సుదర్శన్‌రెడ్డి నగదు బహుమతిగా అందజేశారు. గురువారం ఈ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదుగా నగదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల వారికి చదువుపై పట్టుదల, పోటీ తత్వం, విజయం సాధించాలనే తపన పెరుగుతుందని చెప్పారు. విద్యార్థిని దస్తగిరమ్మ మాట్లాడుతూ 542 మార్కులు సాధించడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ బాబు, ఉపేంద్ర, అగ్గిరప్ప, సుకుమారి, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థులకు ప్రశంసలు

ప్రజాశక్తి-అట్లూరు

తిరుపతిలో రెండు రోజుల కిందట నిర్వహించిన జాతీయస్థాయి జూడో టోర్నమెంటులో అట్లూరు కస్తూరిబా విద్యార్థిని యక్ష రెండో స్థానంలో నిలిచింది. ఇటీవల కడపలో నిర్వహించిన అండర్-14 జిల్లా స్థాయి కుస్తీ పోటీలల్లో గోపిక, తనూజ, కీర్తన, హిమశైలజ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను గురువారం ప్రిన్సిపల్ ఫణిశ్రీ సన్మానించారు. కస్తూరిబా ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రమీల విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

నేడు 'గండికోట' 5వ ముద్రణ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - చాపాడు

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గండికోటలో శుక్రవారం 'గండికోట' 5వ ఎడిషన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ఆ పుస్తక రచయిత, చరిత్ర పరిశోధకుడు తవ్వా ఓబుల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2012లో మొదటిసారిగా ప్రచురించామన్నారు. ఈ పుస్తకం 2013లో రాష్ట్రప్రభుత్వ ఉత్తమ పర్యాటక రచన అవార్డు అందుకుందన్నారు. ఆ తర్వాత పర్యాటకులు, చరిత్ర పరిశోధకుల ఆదరణతో ఐదువ ముద్రణకు నోచుకుందని తెలిపారు. నూతన పుస్తకంలో చరిత్రకు సంబంధించిన కొత్త అంశాలను, ఫొటోలను పొందుపరిచినట్లు ఆయన వివరించారు. కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆధ్వర్యంలో గండికోటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండటంపై ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించడం హర్షణీయమని తవ్వా ఓబుల్‌రెడ్డి అభినందనలు తెలిపారు.



మండలాభివృద్ధికి కృషి

- ఎంపిడిఒ అలవలపాటి ముకుందరెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలాభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. సాధారణ బదిలీల్లో ముద్దనూరు ఎంపిడిఒగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సహకరించాలని కోరారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా పాటుపడతామన్నారు.

ఎఒగా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి (ఎఒ)గా శ్రీనివాసరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా కొండాపురం నుంచి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇక్కడ పని చేస్తున్న ఎ.విజయకుమార్ గతేడాది డిసెంబర్లో ఉద్యోగ విరమణ పొందారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చక్రాయపేట

గత నెల 26న గువ్వల చెరువు ఘాట్ వద్ద ప్రమాదంలో మృతి చెందిన కొండగారిపల్లె వడ్డెపల్లెకు చెందిన కుటుంబాలను గురువారం పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున ఆర్థికసాయం అందించారు. కుటుంబానికి ఒక ఉద్యోగం కూడా ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటామని, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి మహేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎద్దుల చంద్ర, యోగేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వికసిత ఫౌండేషన్, రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గంజాయి, మత్తు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు ఎక్సైజ్ ఎస్ఐ యనమల సిద్ధార్థ యాదవ్, గవర్నమెంట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నర్సింహ పొలిమేర, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దానివల్ల సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం వంటి ఘటనలలో ఎక్కువగా పాలుపంచుకుంటున్నారని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మహదేవపల్లి విద్యార్థి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని మహాదేవపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మేకల బిందు ఎస్‌జిఎఫ్ హ్యాండ్‌బాల్ అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు కడప జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పీడీ ఓబులేస్ ఒక ప్రకటనలో తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యావేత్త వెంకటప్రసాద్, గ్రామ టిడిపి ఇన్‌ఛార్జి రమేష్ విద్యార్థి బిందు, పీడీ ఓబులేస్‌ను అభినందించారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు..

ముద్దనూరు : ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రాజబాబు, ఫిజికల్ డైరెక్టర్ మాధవరెడ్డి తెలిపారు. జమ్మలమడుగు బాలికల కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్ ఎంపికల్లో ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 బాలుర విభాగం హైజంప్‌లో మొదటి స్థానంలో తేజ, మూడవ స్థానంలో గోపిచంద్ నిలిచారన్నారు. లాంగ్‌జంప్‌లో పునీత్ రెండవ స్థానం, 600 మీ. విభాగంలో రెండవ స్థానం నిలిచి ఎన్నికైనట్లు చెప్పారు. అండర్-17 బాలుర విభాగంలో వెంకట తేజ మొదటి స్థానం సాధించాడన్నారు. కార్యక్రమంలో యోగ మాస్టర్ రామ్‌కుమార్, ఉపాధ్యాయుడు అన్వర్ బాషా పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ పోటీలకు స్వామి వివేకానంద విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో జిల్లాస్థాయికి స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు అ పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. పులివెందులలో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఆయా విభాగాలకు చెందిన క్రీడాల్లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. అండర్-17 యోగా పోటీల్లో మణికంఠరెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఎంపికైనట్లు చెప్పారు. ఖోఖో పోటీల్లో అంజన్‌కుమార్ రెడ్డి, బాబు రెడ్డి ఎంపిక య్యారని తెలిపారు. అండర్-14 విభాగంలోని ఖోఖో పోటీల్లో దేవేంద్రరెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, కబడ్డీ పోటీల్లో ప్రశాంత్‌రెడ్డి, వాలీబాల్‌లో శ్రీహరి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. వేంపల్లెలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో కూడా ప్రమీలా, సాహిత్య, జగదీశ్వర రెడ్డి, వెంకటాద్రిరెడ్డి అనే విద్యార్థులు ప్రతిభ చాటినట్లు వివరించారు. ఈ విజయానికి కారకులైన ఫిజికల్ డైరెక్టర్ పద్మజ, అమర్‌ను కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి అభినందించారు.

విభిన్నప్రతిభావంతులకు వైద్య పరీక్షలు

కొండాపురం : స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో విభిన్నప్రతిభావంతులకు ఎంపీడీవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. మండలంలోని 130 మందికి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కృత్రిమ పరికరాలను నెలలోపు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 ఓబు లేసు, ఎంఇఒ-2 రామయ్య, టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ముద్దనూరు : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం కడప వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు వికలత్వ పరీక్షలు నిర్వహించారు. ఎంపిడిఒ ముకుందరెడ్డి పరిశీలించారు. 120 మంది సదరం పత్రాలు పరిశీలించి, వికలత్వ శాతాన్ని బట్టి ప్రభుత్వం పరికరాలు అందజేస్తుందని ఎంపిడిఒ తెలిపారు.

బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల పట్టణంలో రోజురోజుకూ వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. వీటి భయానికి ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బెంబేలెత్తుతున్నారు. వీధుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పిల్లలు, మహిళలతో పాటు ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీటి వల్ల కొన్నిసార్లు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా ఆర్‌టిసి బస్టాండ్, కడప-తాడిపత్రి జాతీయ రహదారి వెంబడి, 11వ వార్డులోని శ్రీరాములపేట, వేంపల్లి రోడ్డులోని తుపాకుల కాంప్లెక్స్, శాంతినగర్ బీసీ హాస్టల్ వీధి తదితర కాలనీల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మాంసం విక్రయదారులు వ్యర్థాలను నిర్లక్ష్యంతో ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు. ఆ వ్యర్థాలను తినేందుకు కుక్కలు అలవాటు పడ్డాయి. మాంసం వ్యర్థాలు దొరకని సమయంలో కుక్కలు దారిన వెళ్లేవారిని వెంబడిస్తున్నాయి. గతంలో ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ప్రజలు వాపోతున్నారు. కొత్తగా బాధ్యతలు

ఎర్రగుంట్ల పట్టణంలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

చేపట్టిన మున్సిపల్ కమిషనర్ స్పందించాలని, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రిజర్వేషన్లు అమలు చేయకపోవడం అన్యాయం

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - (పొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు అగస్తేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన బాడుగ రూముల విషయంలో ఆలయ ఇఒ ఎస్‌సిలకు సంబంధించిన 14.4శాతం రిజర్వేషన్‌ను అమలు చేయలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు మాదిగ, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాలయం రూముల విషయంలో గత రెండు నెలల కిందట నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు, రిజర్వేషన్ విషయపై అభ్యంతరం తెలియజేయగా.. అప్పుడు వేలాన్ని వివిధ కారణాలతో వాయిదా వేశార న్నారు. వేలాన్ని మళ్లీ నిర్వహిస్తామని చెప్పారన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా రూములను అధికారులు తమకు ఇష్టం వచ్చినవారికి కేటాయించారని తెలిపారు. దీనిపై అధికారులను సంప్రదిస్తే వారు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికారి ప్రతినిధి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ యువజన ప్రతినిధి బెనర్జీ పాల్గొన్నారు.

బిసి నేతల సేవలను అధిష్టానం గుర్తించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం పార్టీకి బిసిలు అండగా నిలిచారని, ఆ నాయకుల సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖ బిసి నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పార్టీకి విధేయుడిగా నియోజకవర్గంలో సమర్థవంతంగా కృషి చేశారన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గెలుపు కోసం కష్టపడ్డారన్నారు. అలాంటి నాయకుడికి రాష్ట్రస్థాయిలో చైర్మన్ పదవి కాకుండా డైరెక్టర్ పదవి ఇవ్వడం బిసిలకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. జనసేన నాయకుడు మాదాసు మురళి మాట్లాడుతూ చైర్మన్ పదవికి అన్ని అర్హతలున్న బచ్చల పుల్లయ్యకు డైరెక్టర్ పదవి ఇవ్వడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం కూడా ప్రొద్దుటూరు ప్రాంతానికి ఒక చైర్మన్ పదవి కేటాయించిందని గుర్తు చేశారు. గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య మాట్లాడుతూ బచ్చల పుల్లయ్య ఎమ్మెల్సీగా పనిచేశారని.. పుట్టపర్తి, నంద్యాల, ఆళ్లగడ్డ పార్టీ పరిశీలకుడిగా పనిచేసి పార్టీ గెలుపునకు బాటలు వేశారన్నారు. రెండో విడత ప్రకటించిపోయే చైర్మన్ల పదవులకు రాష్ట్రస్థాయిలో బచ్చల పుల్లయ్యకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటకృష్ణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

ప్రజాశక్తి - పెద్దముడియం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలినాళ్ల నుండి జమ్మలమడుగు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆరంభించారు. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని భీమగుండం, బోడితిప్పనపాడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమగుండం గ్రామనికి రూ.60 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జమ్మల మడుగు టిడిపి సమన్వయకర్త భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రాక్షస పాలనకు తెరదించి రామరాజ్యాన్ని స్థాపించి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ లను అనతికాలంలోనే అమలు చేస్తున్నారని తెలి పారు. కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా అధ్య క్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటరమణయ్య, రూరల్ సీఐ గోపాల్ రెడ్డి, చక్రపాణిరెడ్డి, విగ్నేశ్వర్‌రెడ్డి, స్థానిక కూటమి నాయకుడు డి.కె. కొండారెడ్డి పాల్గొన్నారు.

వేముల : మండలంలోని ముబ్బు చింతలపల్లి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీఏ కూటమి వంద రోజులు పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ అందిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ సచివాలయ పరిధిలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాముడు ప్రభుత్వ 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ నోడల్ అధికారి మునికుమార్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

చక్రాయపేట : ఇది మంచి ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వమని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి మా రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మారెళ్లమడక గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీటెక్ రవి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్, తహశీల్దార్ విజయకుమారి, మాజీ జెడ్పిటిసి తుడుమలదిన్నె రాధాకృష్ణయ్య, బిజెపి రామచంద్రారెడ్డి, మండలం ఉపాధ్యక్షులు ఎద్దుల చంద్ర, అశోక్, సర్పంచులు కిరణ్‌కుమార్‌రెడ్డి నరసింహులు, ఏపీఎం ఆంజనేయులు, వ్యవసాయ అధికారి నవంత్ బాబు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

చాపాడు : 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మాజీ మండల శాఖ అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి తెలిపారు. సోమాపురం సచివాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సిద్ధారెడ్డిపల్లెలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. టిఒ పల్లి గ్రామంలో ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఒ జగదీశ్వర్‌రెడ్డి ఇసి రాజా, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, విఆర్ఒ సుబ్బన్న, టిడిపి నాయకులు నాగిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, సిద్ధారెడ్డిపల్లి సర్పంచ్ భర్త హాజరత్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఖాజీపేట : టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని, ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు సిద్దారం ఖదీరుల్లా పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వంద రోజుల్లో సాధించిన విజయాలు, ప్రజలకిచ్చిన హామీల నెరవేర్చడం గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎడీఒ వెంకటరమణ, ఈఓపిఆర్‌డి సుబ్బారెడ్డి, విద్యుత్ ఏఈ నాగరాజు, సెక్రటరీ తులసి కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రభాస్కర్‌రెడ్డి, కె కె బ్రదర్స్, సునీల్ పాల్గొన్నారు.



సిఎం చంద్రబాబుకు చెక్కులను అందజేస్తున్న రాహుల్, హరినాథ్

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

విజయవాడ వరద బాధితుల సహాయార్థం, అన్న క్యాంటీన్, ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు సానే రాహూల్, ఆయన మేనమామ అంగళ్లశెట్టి హరినాథ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు గురువారం రూ.3లక్షల చెక్కును అందజేశారు. విజయవాడ రాష్ట్ర సచివాలయంలో అందజేశారు.

బ్రహ్మంగారిమఠం : విజయవాడ పరిసర ప్రాంతంలో జరిగిన వరద నష్టానికి మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ఆర్థికసాయం చేశారు. రూ.10,116 డిడిని ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ నిధికి జెసి అధితి సింగ్‌కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఆంగ్లశాఖ అధ్యాపకులు హిదయతుల్లా ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మనాభ మూర్తి, సుబ్బరామయ్య అధ్యాపకులు బసిరెడ్డి, శ్రీనివాసులు, బొల్లు రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పార్ట్ టైం అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గురురత్నం, అశోక్, సుభాన్, విద్యార్థులు ధర్మతేజ, నాగేంద్ర, మనోహర్, జస్వంత్, ఆకాష్ పాల్గొన్నారు.

ఉమ్మడి భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామ యాదవ కుటుంబాలకు చెందిన దేవస్థాన భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు చూడాలని స్థానికులు కోరారు. ఆ మేరకు వారు గురువారం రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉమ్మడిగా దేవాలయ అవసరాలకు అనంతపురం గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 199-1బి-2లో 3.63 ఎకరాల పొలం ఉందన్నారు. ఈ గ్రామ కంఠం భూమిని 1977లో ఒక్కో యాదవ కుటుంబానికి 6 సెంట్ల వంతున 60 కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు. 1985లో అగ్ని ప్రమాదం జరిగి ఇళ్లు పూర్తిగా కాలిపోగా, వాటిలో పట్టాలు కూడా కాలిపోయాయన్నారు. ఇదే అదునుగా తీసుకొని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అనుచరుడు పామిడి రవీంద్ర యాదవ్ గ్రామ కంఠం భూమిని దౌర్జన్యంగా సేద్యం చేసుకొని పంట సాగు చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. గ్రామ పెద్దలు చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా ఎమ్మెల్యే అండ చూసుకొని రెచ్చిపోయి భాదితులపైనే కేసులు పెట్టిస్తానని బెదిరింపులకు దిగుతున్నాడన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు విచారించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, రవిశంకర్, రామసుబ్బయ్య, నాగరాజు, వెంకటరమణ పాల్గొన్నారు.

IN THE COURT OF III Addl. JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S.No. 663/2021

Shaik Abdul Salam Rep.by his G.P.A. Holder Shaik Abdul Kalam, S/o Mahaboob Saheb D.No.2/201-7, Balaji Nagar, Kadapa City.

...Plaintiff

Vs

D6. Gollapalli Sreenivasulu, S/o Gangaiah.
D7. Gollapalli Venkata Subbamma, D/o G.Venkata Subbaiah,
D6, D7 are residing at D.No.57/145-A, Sastri Nagar, D.M.H.O. Office Back Side, Akkayapalli, Kadapa City.

...Defendants No.6&7

సమన్లు

పై నెంబరులో 6,7 ప్రతివాదుల సమన్లుకు గాను 3.10.2024వ తేదీన వాయిదా వున్నది. సదరు ప్రతివాదులకు ఆక్షేపణలున్న ఎడల ఉదయం గం.10.30లకు పై కోర్టులో వాయిదాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సపార్టీగా తీర్మానించబడును.

పి.వి.సుధాకర్
వాదితరపు అడ్వకేటు,
కడప.

కర్నాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, దేశ వ్యాప్తంగా

కడప బ్రాంచి : 42/199-7. ఫస్ట్ ఫ్లోర్, చంగల్వ టవర్స్, ఎన్జీఓకాలనీ, న్యూ ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, కడప-516002, వైఎస్ఆర్ జిల్లా, ఆం.ప్ర.
ఫోన్ నం.: 08562-241781/82
ఇ-మెయిల్: cuddapah@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
సిఐఎన్: L85110KA1924PLC001128

సేఫ్ డిపాజిట్ లాకర్ అద్దెదారులకు ప్రకటన

ఎవరైతే లాకర్ సదుపాయం పొందియున్న దిగువ వినియోగదారులు, మేము అనేక పర్యాయాలు కోరినప్పటికీ గత నాలుగు సం॥లకు మించినప్పటి నుండి లాకర్ అద్దె చెల్లించలేదు. అందుకుగాను, దయచేసి గమనించవలసింది ఏమనగా, బ్యాంకు యొక్క నియమాలు& నిబంధనల ప్రాతిపదికన 04.10.2024 నాటికి లేదా ముందుగా అద్దెను చెల్లించనట్లైతే, బ్యాంకు సదరు లాకర్‌ను పగులగొట్టి/ తెరుచుట చేస్తుంది. లాకర్ ఏరియర్స్ మరియు పగులగొట్టు/ తెరుచు చార్జీలు అద్దెదారుల నుండి రాబట్టబడుతుంది..

క్ర.సం.	లాకర్ నెంబరు	అద్దెదారుల పేరు & చిరునామా	లాకర్ అద్దె ఏరియర్స్
1	ఎస్1-21	శ్రీ మోహన్ నారంశెట్టి, తండ్రి మల్లేసు ఎన్., డోర్ నం.45/207,బాలాజీ నగర్, ఐటిఐ సర్కిల్, రవీంద్ర నగర్, కడప-516003.	రూ.7089.00
2	ఎం1-179	శ్రీ మహ్మద్ ఇబ్రహీం షేక్ & శ్రీమతి షేక్ తబస్సుం, ఇరువురి నివాసం:ఫ్లాట్ నం.504, కృష్ణా తేజ అపార్టుమెంట్, సిఐటిఐ కేబుల్ ఆఫీసు ప్రక్కన, కడప-516001.	రూ.18,862.00

ప్రదేశం: కడప
తేది: 25.09.2024
బ్రాంచి మేనేజర్

మొదటి అడ్మిషన్ అందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్

పశువైద్య కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రూరల్ పరిధిలోని పశువైద్య కళాశాలలో 2024-25 మొదటి సంవత్సర విద్యార్థులకు అడ్మిషన్ ప్రక్రియ మొదలైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సర ప్రవేశాలు ఈ నెల 26 నుండి 28 వరకు కొనసాగుతాయన్నారు. ఆన్‌లైన్ ద్వారా 60 మందికి ప్రవేశం కల్పించారన్నారు. 28న ఓరియంటేషన్ క్లాస్ ఉంటుందన్నారు. ఈనెల 30 నుండి మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభమవుతాయన్నారు. మొదటి అడ్మిషన్ పొందిన విద్యార్థినికి ప్రిన్సిపల్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఇందిర పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వ కార్యాలయాలు, నివాసాల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తహశీల్దార్ రామకుమారి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయ ఆవరణలో విఆర్‌ఒలు, సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభ్రత పాటిస్తే రోగాలు దరి చేరవన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు.

ప్రొద్దుటూరు-థర్మల్ మధ్య రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు రామేశ్వరం-థర్మల్‌కు వెళ్లే దారిని అధికారులు తాత్కాలికంగా మూసేశారు. సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నానది నుంచి ప్రొద్దుటూరు-థర్మల్ వెళ్లే రోడ్డు మైలవరం జలాశయం నుండి పదివేల క్యూసెక్కులు నీరు విడుదల చేయగా కొట్టుకుపోయింది. తహశీల్దార్ గంగయ్య నదీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం డ్యామ్ నుండి వరదనీరు విడుదలైనందున, దానికి తోడు వర్షపు నీరు అధికంగా వస్తున్నందున ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి రామేశ్వరం మీదుగా థర్మల్‌కు వెళ్లే రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సామాజిక కార్యక్రమాలు హర్షణీయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యాబోధనతోపాటు ఉపాధ్యాయులు సేవలు అందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో ముందుండడం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం గొప్పతనమని ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి కొనియాడారు. మండల పరిధిలోని గూడెంచెర్వు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసిన ఉచిత దంత, జనరల్ వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎస్‌టి యు అనేక ఉపాధ్యాయ సేవా కార్యక్రమాలు చేస్తోందన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరిచి డాక్టర్లను పాఠశాలకే పిలిపించి వైద్య సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్, పాఠశాల ఉపాధ్యాయుడు గురుకుమార్ మాట్లాడుతూ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు జ్వరం, జలుబు, దగ్గు తదితర వ్యాధులతో, దంత సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించి దంత వైద్యులు డాక్టర్ భారతి,డాక్టర్ తేజ, డాక్టర్ దీపికను పాఠశాలకే పిలిపించి వైద్య సేవలు అందించామని తెలిపారు. విజయవాడ వరద బాధితులకు కూడా సంఘం తరుపున సాయం చేశామన్నారు. సమావేశంలో జమ్మలమడుగు ఎంఇఒ డి.చంద్రశేఖర రావు, పెద్దముడియం ఎంఇఒ చౌడయ్య, ఎస్‌టియు రాష్ట్ర కమిటీ కన్వీనర్ కుండా భాస్కర్, జమ్మలమడుగు మండల అధ్యక్షులు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, ఆర్థిక కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై చిత్ర లేఖనం పోటీలు

ప్రజాశక్తి - వేంపల్లె

పరిసరాల శుభ్రతపై బాలుర పాఠశాలలో చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం డ్రాయింగ్ మాస్టర్ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత-పరిశుభ్రతపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రతిభ చాటినా విద్యార్థులను హెచ్‌ఎం శివ మునెమ్మ అభినందించారు.

నన్నారి ఫ్యాక్టరీలో చోరీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని పార్లపల్లి రోడ్డులో బాషా అనే వ్యక్తి నన్నారి ఫ్యాక్టరీ నడుపుతున్నాడు. గురువారం నన్నారి ఫ్యాక్టరీలో దొంగలు పడి 8 సిలిండర్లు, ఫిల్లింగ్ మిషన్‌తోపాటు మూడు మోటర్లను అపహరించారు. వీటి విలువ దాదాపు రూ.14 లక్షలు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హత్య కేసులో నిందితులకు జైలుశిక్ష

ప్రజాశక్తి - వేంపల్లె

హత్య కేసులో ఇద్దరు నిందితులకు జైలుశిక్ష, జరిమానా విధించినట్లు సిఐ సురేష్‌రెడ్డి తెలిపారు. వేంపల్లె పోలీసు స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016లో మండలంలోని పాములూరు గుట్టలో గుర్తు తెలియని మగ శిశువు మృతి చెందడంతో, అప్పటి పాములూరు విఆర్‌ఒ నందిమండలం సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మధు మల్లేశ్వరరెడ్డి కేసు నమోదు చేశారు. ఈ కేసును డిఎస్పీ వాసుదేవన్ దర్యాప్తు చేశారన్నారు. పులివెందుల కోర్టులో అడిషనల్ జడ్జీ వెంకటేశ్వరరావు ఎదుట పిపి ఖదిరున్నీషా వాదనలు జరపగా ముద్దాయిలైన పులివెందులకు చెందిన బత్తిన మలేశ్వరికి ఏడాది జైలు శిక్షతోపాటు జరిమానా విధించగా, బత్తల చిన్నకు మూడు సంవత్సరాల జైలుశిక్షతోపాటు జరిమానా విధించినట్లు తెలిపారు.

రాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

E.P.No. 16/2024

O.S.No. 341/2020

జి.మురళిధర్, S/o Late క్రిష్ణమూర్తి, వయస్సు 42 సంవత్సరాలు, డోర్ నెం.3/30, రామ్‌నగర్‌వీధి, టి.బి.రోడ్డు, ప్రొద్దుటూరు-516360, కడప జిల్లా. **...పిటీషనరు/డిహెచ్‌ఆర్**

Vs

యస్.మంజుల, W/o రాజు, వయస్సు 45సం॥రాలు, డోర్ నెం. 3/188, వైఎమ్‌ఆర్‌కాలని, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. **...రెస్పాండెంట్/జెడిఆర్**

నోటీసు

పై నెంబరు E.P.ని పై J.Dr పై E.P. మొత్తం రాకోరి E.P. షెడ్యూల్ దాఖల ఆస్తిని అటాచ్‌మెంట్ కోరి D.Hr పై E.P.ని దాఖలు చేసి ఉన్నాడు. అట్టి E.P. నందు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు యందు 18.10.2024 తేదీన ఉదయం 10.30ని॥లకు హాజరు కావలయును. అట్టి లేని యెడల పరోక్షంగా తీర్మానించబడును.

SCHEDULE

Site situated in Kadapa District, Proddatur Sub-district, Kamalapuram Sub-district, Yerraguntla Mandal, Hanumanagutti Grama Panchayat, Hanumana gutti Village fields, Plot No. 19,

Sarkar Punji Survey No.470/2 an extent of Ac. 12-50 cents poora pyki Ac.5-50 cents pyki an extent of Ac.0-05 cents 495 square links or 0.022 hectors or 266 square yards bounded as follows. East : 12 feet width rastha in the same survey number, West : Site of Plot No.60, North: Site of Plot No.18, South: 20 feet width of joint rastha.

Within these boundaries east-west: 57 feet or 17.3 meters including 12 feet rastha, north-south 42 feet or 12.8 meters including 10 feet rastha, with all easementary rights.

R.M.PRASAD
Advocate,
Proddatur.